క్లుప్తంగా

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి


వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

రాజంపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ సతీష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని సర్వే నంబర్లు 575, 576, 577 భూములను నిరుపేదలకు పంచాలని కోరారు. భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్, రాజంపేట మండల కార్యదర్శి బత్తుల ఈశ్వర్, గ్రామ కార్యదర్శి హనుమాన్లు పాల్గొన్నారు.

15న నల్ల పోచమ్మ బోనాల పండుగ


మాట్లాడుతున్న కులసంఘాల ప్రతినిధులు

బాన్సువాడ : ఈ నెల 15న బాన్సువాడలో నల్ల పోచమ్మ బోనాల పండుగ నిర్వహించనున్నట్లు అన్ని కుల సంఘాల ప్రతినిధులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని బేతాళ స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ బోనాల పండుగను నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారన్నారు. పట్టణంలో ఉన్న అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాల పండుగ నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల ప్రతినిధులు జంగం గంగాధర్, ఉప్పరి లింగం, గంట్యాల బాలకృష్ణ, ఆనంద్, చందు, సంగమేశ్వర్, శ్రీనివాస్, సాయిలు, మోతీలాల్, పత్తి శ్రీకాంత్, దాసరి గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగులకు అన్యాయం చేయద్దు


సీఎంకు పంపే లెటర్‌లను చూపుతున్న ఉద్యోగులు

కామారెడ్డి టౌన్ : ప్రభుత్వ ఆస్పత్రులలో విధులు నిర్వహిస్తున్న ఎయిడ్స్ నియంత్ర సంస్థ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగుల జేఏసీ రీజియన్ ఇన్‌చార్జి నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జీజీహెచ్, ఏఆర్టీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ వైద్యులు, ఉద్యోగులు సోమవారం ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు సీఎంకు పోస్టు ద్వారా లెటర్‌లను పంపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్(నాకో) కింద రాష్ట్రంలో సాక్స్ సొసైటీ పరిధిలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో, ఏఆర్టీ సెంటర్‌లలో విధులు నిర్వహిస్తున్న తమకు తెలంగాణ సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు స్నేహ, ప్రియ, ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, ఉద్యోగులు రవి, లలిత, ఉదమ్, ప్రవీణ్, మెహరాజ్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



నిజాంసాగర్(జుక్కల్): మత్తడి పోచమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో రథోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి నిధులతో తయారు చేసిన రథానికి వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో..



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో గల శ్రీరామాలయ కమిటీ ఆధ్వర్యంలో సీతా రాముల విగ్రహాలను రథయాత్ర నిర్వహించారు.రాముల వారిని గ్రామంలో ఊరేగించడం ప్రతి ఏడాది ఆనవాయితీ అని ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పంతులు నారాయణ బరద్వాజ్, మాజీ సర్పంచ్ అరిగె సాయిలు, మాజీ ఎంపీటీసీ కందిమల్లేష్ ,గ్రామస్తులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గంతోనే సత్వర పరిష్కారం

- బాధితులు పోలీస్‌స్టేషన్లు,కోర్టులు చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవద్దు
- బాన్సువాడ కోర్టు జడ్జి భార్గవి
- పలు చోట్ల కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం


బాన్సువాడలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కోర్టు జడ్జి భార్గవి


ఎల్లారెడ్డిలో.. ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్


భిక్కనూరులో .. సీఐ సంపత్‌కుమార్

బాన్సువాడ : ఇరువర్గాల బాధితులు పోలీస్ స్టేషన్లు, కోర్టులు చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చునని బాన్సువాడ కోర్టు జడ్జి భార్గవి అన్నారు. సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి ప్రారంభించారు.ఇక్కడ ఉచితంగా న్యాయ సేవలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, సిఐ అశోక్, కమ్యూనిటీ మీడియేషన్ వలంటీర్లు పుష్పవతి, రామకృష్ణారెడ్డి, అయ్యాల సంతోష్, సాయిబాబా, అహ్మద్ హుస్సేన్ ఉన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను మున్సిపల్ కమీషనర్ మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఇందులో ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ కుదిర్చేందుకు ప్రయత్నిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్, వలంటీర్లు శ్రీనివాసాచారి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

సదాశివనగర్/భిక్కనూరు/బిచ్కుంద/నిజాంసాగర్ : సదాశివనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను సీఐ సంతోష్‌కుమార్ ప్రారంభించారు. భిక్కనూరులో సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని సీఐ సంపత్‌కుమార్ ప్రారంభించారు.బిచ్కుంద గ్రామ పంచాయతీలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను తహసీల్దార్ వేణుగోపాల్, సీఐ నరేష్ ప్రారంభించారు. నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్, ఎస్సై శివకుమార్, కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ వలంటీర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అధికారులు పాల్గొన్నారు.


బిచ్కుందలో.. ప్రారంభిస్తున్న సీఐ నరేశ్


నిజాంసాగర్‌లో.. ఎస్సై శివకుమార్


సదాశివనగర్‌లో మాట్లాడుతున్న సీఐ సంతోష్

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



గండిమాసానిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

బాన్సువాడ రూరల్/ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట/లింగంపేట/పెద్దకొడప్‌గల్ : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంత్రి అంజవ్వ కోరారు. సోమవారం మండలంలోని పులికుచ్చతండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండిమాసానిపేటలో ఆర్డీవో మన్నె ప్రభాకర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నాగిరెడ్డిపేట మండలం తాండూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ రజితరెడ్డి ప్రారంభించారు.మాల్తుమ్మెద సొసైటీ పరిధిలోని చీనూర్, వాడి గ్రామాలతోపాటు తాండూర్ పరిధిలోని తాండూర్, ఆత్మకూర్, జలాల్‌పూర్, మెల్లకుంటతాండ, జప్తిజాన్కంపల్లి, బొల్లారం, రాఘవపల్లి గ్రామాల్లో పాలకవర్గ సభ్యులు రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.లింగంపేట మండలం శెట్పల్లిసంగారెడ్డి, లింగంపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, పెద్దకొడప్‌గల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.



పులికుచ్చతండాలో..బాన్సువాడ ఏఎంసీ చైర్‌పర్సన్ అంజవ్వ, తాండూర్‌లో.. ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ రజిత

భక్తులు సన్మార్గంలో నడవాలి


మాట్లాడుతున్న మాధవానంద స్వామి

ఎల్లారెడ్డిరూరల్: భక్తులు సన్మార్గంలో నడవాలని తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని రామాలయంలో భక్తుల నుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దైవారాధన చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రణయ్‌కుమార్, ఆలయ ధర్మకర్తలు తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే జాజాలకు ఆహ్వానం


ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రామారెడ్డి/ గాంధారి : రామారెడ్డిలో సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆహ్వానించారు.ఈ నెల 12న జరిగే రథోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను అందించారు. గాంధారి మండలం గౌరారం గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయంలో జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు లింగాల చిన్నశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి కాసర్ల స్వామి, మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రాజంపేట/నిజాంసాగర్/పెద్దకొడప్‌గల్ : సీసీ రోడ్డు నిర్మాణ పనులను పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. రాజంపేట మండలం బస్వన్నపల్లిలో రూ. 20లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పార్టీ జనరల్ సెక్రెటరి సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో రూ. 5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రదీప్ ప్రారంభించారు. పెద్దకొడప్‌గల్ మండలం అంజని జీపీ పరిధిలోని లచ్చిరాం తండాలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాతికేళ్లుగా అంబలి కేంద్రం ఏర్పాటు

- వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి


బాన్సువాడలో అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ : పట్టణంలోని పాతికేళ్లుగా అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ తాడ్కోల్ చౌరస్తా వద్ద నాగులగామ వెంకన్న ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు వారీ కూలీలు, రైతులు ప్రతీ రోజు అంబలి తాగితే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రజతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

బాన్సువాడ రూరల్ : శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాల స్థాపించి 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ డా. వేణుగోపాల స్వామీ ఆధ్వర్యంలో కళాశాల కమిటీతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. వేడుకలు విజయంతం చేయడానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలను అప్పగించారు. ఈసమావేశంలో స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ప్రిన్సిపల్ వేణుగోపాల స్వామీ, నాయకులు ఎర్వాల కృష్ణారెడ్డి, దుర్గం శ్యామల, జంగం గంగాధర్,నాగులగామ వెంకన్న, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.


లింగంపేట: మెంగారం హనుమాన్ ఆలయం వద్ద కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు


నిజాంసాగర్: అచ్చంపేటలో...

హోరాహోరీగా కుస్తీ పోటీలు


బాన్సువాడ రూరల్ : సోమేశ్వర్‌లో కుస్తీపడుతున్న మల్లయోధులు

లింగంపేట/బాన్సువాడ రూరల్/నిజాంసాగర్/గాంధారి/నస్రుల్లాబాద్ : శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల కుస్తీపోటీలు నిర్వహించారు. లింగంపేట మండలం మెంగారం హనుమాన్‌ఆలయం వద్ద, బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామంలో నిజాంసాగర్ మండలం అచ్చంపేట రామాలయం వద్ద, గాంధారి మండల కేంద్రంలో,నస్రుల్లాబాద్ మండలం రాముల గుట్ట తండాలో మల్లయోధుల కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా టెంకాయ కుస్తీ నుంచి వెండి కడెం వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన కుస్తీ వీరులకు నగదు, వెండి కడియం అందజేశారు. గాంధారిలో ఆఖరి కుస్తీ విజేతకు ఐదు తులాల వెండి కడియం బహూకరించారు. గెలుపొందిన మల్లయోధులకు నగదు అందించి శాలువాతో సత్కరించారు. లింగంపేట మండలం భవానిపేట రామాలయం వద్ద మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.


నస్రుల్లాబాద్: రాముల గుట్ట తండాలో..


గాంధారి : ఆఖరి కుస్తీ విజేతకు వెండికడియం బహూకరిస్తున్న నిర్వాహకులు

సమస్యలను పరిష్కరించాలని షబ్బీర్ అలీకి వినతి


షబ్బీర్ అలీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్/మాచారెడ్డి : కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అక్రమంగా చేపట్టిన ఔట్ సోర్సింగ్ నియామకాలను రద్దు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి సోమవారం బీసీ, గిరిజన విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, వినోద్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే గజ్యానాయక్ తండా చౌరస్తాలో డ్రైయినేజీ నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు మాచారెడ్డిలో షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు.

ఎల్లారెడ్డిలో ఎడ్లబండ్ల ప్రదర్శన


ఎల్లారెడ్డిలో ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిరూరల్ : పట్టణంలో సోమవారం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా రామాలయం నుంచి లక్ష్మమ్మ ఆలయం వరకు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తదితరులున్నారు.

రాఘవపల్లిలో ..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని రాఘవపల్లి గ్రామశివారులో గల లింగోసిపోచమ్మ జాతరను సోమవారం గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ఎడ్లబండ్లను తిప్పి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద జరిగిన ఎడ్లబండ్ల ప్రదర్శనను తిలకించేందుకు చుట్టూపక్కల గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.


రాఘవపల్లిలో ..

విద్యుత్‌శాఖ ప్రజావాణిలో ఒక ఫిర్యాదు


ఫిర్యాదును స్వీకరిస్తున్న డీఈ విజయసారథి

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక ఫిర్యాదు వచ్చినట్లు డీఈ విజయసారథి తెలిపారు. ఎల్లారెడ్డికి చెందిన ఒకరు విద్యుత్ బిల్లు ఎక్కువగా వచ్చిందని ఫిర్యాదు చేశారన్నారు. విద్యుత్ అధికారులు తదితరులున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక ఫిర్యాదు వచ్చినట్లు తహసీల్దార్ ప్రేమ్ కుమార్ తెలిపారు. రేషన్ కార్డుకు సంబంధించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ తదితరులున్నారు.

సంక్షిప్తం

కిసాన్ మున్నూరుకాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని కల్కినగర్, దేవునిపల్లి కిసాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా పంతులు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పట్నం గోపాల్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా బెల్లం మహేష్, సంయుక్త కార్యదర్శిగా గొప్కె శ్రీకాంత్ పటేల్, కోశాధికారిగా ఆముదాల భానుశంకర్ పటేల్, సలహాదారులుగా కానుకుంట గోవర్దన్, సుదర్శనం రాములు, కాసం రాజయ్య, కానుకుంట సురేందర్, బిట్ల కృష్ణ, గుర్రం నర్సింలు ఎన్నికయ్యారు.

పద్మాజీవాడి పద్మశాలి సంఘం..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో సోమవారం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా తుమ్మ సాయిబాబా, కోశాధికారిగా సామల బాల్‌చంద్రం, కార్యదర్శిగా మెరుగు వెంకట స్వామి, సహాయ కార్యదర్శిగా చౌకి ఆంజనేయులు ఎన్నికయ్యారు.కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకులాలకు ఎంపిక

రాజంపేట: మండలంలోని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకులాలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం నగేశ్ తెలిపారు. టీజీసెట్ 2025 ఐదో తరగతి ప్రవేశ పరీక్షలో ముగ్గురు విద్యార్థులు మాసుల వర్షిత్, బీర్కూరు రూపేష్, దివస్ సత్తా చాటారని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

రాజంపేటలో చలివేంద్రం ప్రారంభం

రాజంపేట: రాజంపేట జీపీ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. పంచాయతీ కార్యాలయాలనికి వచ్చే గ్రామస్తులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మోడల్ పాఠశాల వార్షికోత్సవం

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని అచ్చంపేట మోడల్ పాఠశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినుల ఆటా, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మహమ్మద్ నగర్, నిజాంసాగర్ మండలాల ఎంఈవోలు అమర్‌సింగ్, తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ కార్తిక సంధ్య, టీచర్లు పాల్గొన్నారు.

హాజీపూర్‌తండాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని హాజీపూర్ తండాలో సోమవారం ఎన్ఎస్ఎస్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడారు. మొదటి రోజు ప్రభుత్వ పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.

బస్టాండ్ మరమ్మతులకు రూ.33లక్షలు మంజూరు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేట ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతుల కోసం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు రూ.33లక్షల నిధులు మంజూరు చేయించారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను సోమవారం వారు పరిశీలించారు.

అలరించిన స్వయంపాలన దినోత్సవం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని లింగంపల్లికలాన్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎంగా దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులుగా బద్రి, విష్ణు, రాధిక, సారిక, మోహన్, హర్షవర్ధన్ వ్యవహరించి తోటివిద్యార్థులకు పాఠాలను బోధించారు. హెచ్‌ఎం జయరాంరెడ్డి టీచర్లు ఉన్నారు.